

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 5 జూన్ 2025 పేజీలు 8


గ్రామపంచాయతీ అన్నాక
# సమస్యలు లేకుండా ఎలా ఉంటాయి ...?


గ్రామపంచాయతీ కార్యాలయం

- ప్రభుత్వం డబ్బులు ఇవ్వట్లేదు మా దగ్గర డబ్బులు లేవు
- గ్రామపంచాయతీకి నిధులు రాక సంవత్సరం పైన అయింది
- ఒక్కో గ్రామపంచాయతీకి మేమే రెండు లక్షల పైన ఖర్చు చేశాం
- ధర్నాలకు సిద్ధమవుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శులు


వృథాగా పోతున్న మంచినీరు


నీరులేక ఎండిపోతున్న నర్సరీలోని మొక్కలు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః మండలంలోని పులగంబండ గ్రామపంచాయతీ పరిధిలో అధికారుల పాలనలో పంచాయతీ పనితీరుపై ప్రజల నుండి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సూర్య ప్రతినిధి తండాను సందర్శించగా పారిశుద్ధ్య లోపం కనిపించింది. నిరంతరాయంగా గేట్‌వాల్ లేకుండా మంచినీరు అందించే క్రమంలో ఎక్కడపడితే అక్కడ లీకేజీలతో రోడ్డు మొత్తం బురద జలమయంగా మారాయి. వీధి ధీపాలు పట్టపగలు వెలగడం వలన విద్యుత్ వృథా అవుతుంది. పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించగా తాళం వేసి కనిపించిన కార్యదర్శి జాడ కనిపించలేదు. మిగతా 2లో

# ప్రత్యేక పాలన అస్తవ్యస్తం

- ప్రజలకు కరువైన జవాబుదారీతనం
- సమస్యలు వినేవారు లేక ప్రజల అవస్థలు
- గ్రామపంచాయతీల్లో కుంటుపడ్డ అభివృద్ధి
- పని ఒత్తిడిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు


గ్రామపంచాయతీ కార్యాలయం

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః ప్రత్యేకాధికారుల పాలనలో జిల్లా వ్యాప్తంగా 486 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పూర్తిగా కుంటు పడింది. గ్రామపంచాయతీలకు ఎన్నికలు జర పకపోవడంతో 15వ ఆర్థిక కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నిలిపివేశారు. గ్రామ పంచాయతీలకు ఇంటి పన్నులే దిక్కుగా మారాయి. గతేడాది ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలక మండళ్ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన ఏర్పాటు చేశారు. సంవత్సరకాలంగా జవాబుదారీ తనం లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మిగతా 2లో

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

- పలు గ్రామాలలోని సమస్యలు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలు గ్రామాలలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుదవారం మార్నింగ్ వాక్ చేసుకుంటూ పారిశుద్ధ పనులను అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉదయం 6 గంటలకు మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామం చేరుకుని వీధులన్ని కలియ తిరుగుతూ పారిశుద్ధ పనులను పరిశీలించారు. అనంతరం ఇటీవల బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి పులిపలుపుల చెరువుకు నీరు అందించడానికి తన సొంత ఖర్చులతో కాలువ తవ్వించి నీటిని తరలించిన నేపథ్యంలో మిగతా 2లో

# భూ సమస్యలు పరిష్కరించటానికే రెవెన్యూ సదస్సులు..

రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన : జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః భూ సమస్యలను పరిష్కరించటానికే రెవెన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం మేళ్లచెర్వు మండలం రేవూరు, హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మిగతా 2లో

# భూ సమస్యలు పరిష్కరించటానికే రెవెన్యూ సదస్సులు..

**మొదటిపేజీ తరువాయి...**
క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను దరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొనిరాగా ఆ తర్వాత మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా, రెండో దశలో మే 5 నుంచి జిల్లాకి ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులని స్వీకరించామని తెలిపారు. అట్టి ధరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.

రేషన్ దుకాణాల తనిఖీ...

రేవూరు, మేళ్ళచెర్వు గ్రామంలోని రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బంది పడకుండా సన్నబియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. తదుపరి మేళ్ళచెర్వులోని శ్రీనివాస సాయి శివయ్య రైస్ మిల్లుని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహశీల్దార్‌లు రాజేందర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, ఆర్ఐలు సుశీల, మోషీన్ బాబా, జానకిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కూతురు



కోదాడ, మేజర్‌న్యూస్ : విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం ఎల్ ఎన్ రెడ్డి (63)మంగళవారం సాయంత్రం మృతి చెందారు. మార్చ్ 6న కొమరబండ వై జంక్షన్ వద్ద గుర్తుతెలియని వాహనము ఢీ కొట్టి వెళ్ళింది. ఆయన తలకు బలమైన గాయం కావడంతో స్పృహ కోల్పోవడం జరిగింది. అనంతరం ఖమ్మం, హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందడం జరిగింది. ఫలితం లేకపోయింది. నాటి నుండి మృత్యువాత పడే వరకు హాస్పటల్ లోనే కోమాలో ఉండి తుది శ్వాస విడిచారు. ఆయన స్వగ్రామం కూసుమంచి మండలం కొత్తూరు గ్రామం. ఎం ఎల్ ఎన్ రెడ్డి ఉపాధ్యాయులుగా చిన్నారి గూడెం, రామాపురం, గణపవరం, కొమరబండ, ముకుందాపురం గ్రామాలలో సేవలు అందించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు.ఆయన మృతి పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు, విశ్రాంత ఉపాధ్యాయులు, రాజకీయ ప్రముఖులు, ప్రజలు కడసారి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కూతురు అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. ఉపాధ్యాయులు కస్తూరి రాములు,కేతిరెడ్డి రామిరెడ్డి తో పాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** పులిపలుపుల పెద్ద చెరువులో ఎంత మేరకు నీరు చేరుకుంది, చెరువు కట్ట పటిష్టంగా ఉందా లేదా అనే విషయాలతో పాటు చెరువు అలుగును గ్రామస్థులతో కలిసి పరిశీలన చేశారు.పులిపలుపుల నుండి బీరెల్లిగూడం గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించి, రోడ్డుకు చుట్టు పక్కల ఉన్న రైతులతో మాట్లాడారు.రోడ్డు ను ప్రమాదకర మూల మలుపులు లేకుండా స్ట్రెట్ గా ఉండేలా చూడాలని రోడ్డు కాంట్రాక్టర్ ను ఆదేశించారు.అదేవిదంగా ఉకోండి గ్రామానికి చేరుకుని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ మురళి, మర్రి మత్స్యగిరి యువకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేమనపల్లి సైదులు,యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మండల అభివృద్ధి అధికారి మేకల విజయభాస్కర్ మండల పంచాయతీ అధికారి కే స్వరూప రాణి కార్యదర్శులు చిత్రం రమేష్, గీత, శ్రీకాంత్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్,మాజీ సర్పంచులు మిర్యాల వెంకటేశ్వర్లు మాధగోనీ రాజేష్ గౌడ్, గోపగోని పాపయ్య, ఖమ్మంపాటి వెంకన్న,మునుగోటి నరసింహ తది తరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అన్నాక సమస్యలు లేకుండా ఎలా ఉంటాయి ...?

**మొదటిపేజీ తరువాయి...** సమయపాలన పాటించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న వన మహోత్సవం కార్యక్రమానికి సిద్దం చేయాల్సిన నర్సరీ మొక్కలు ఎండిపోయి కనిపించాయి. పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపించింది. పులగంబండ తండాల, మూసిఒడ్డు తండా రెండు గ్రామాలు కలిపి ఉన్న ఈ గ్రామపంచాయతీలో ప్రజల ఫిర్యాదు మేరకు అక్కడకు వెళ్లిన సూర్య ప్రతినిధి సమస్యలను పరిశీలించినంతరం పంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా అన్ని గ్రామపంచాయతీలలో సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వం సం వత్సరం నుండి నిధులు మంజూరు చేయట్లేదు, మా గ్రామపంచాయతీలో కార్యదర్శులు ఒక్కొక్కరం రూ. 2లక్షల పైన అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేస్తున్నాం, అభివృద్ధి పనులు చేపట్టిన గ్రామంలోని కొందరు ఆకుతాయిలు వాటిని ధ్వంసం చేస్తూ నష్టపరుస్తూ ఉండటం వలన మళ్లీ మళ్లీ అవే పనులు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే గ్రామపంచాయతీ రూ. 2లక్షలు ఖర్చు చేసామని, మేము చిన్న జీతాలు చేసుకుంటూ ఇంత ఖర్చు చేసి సంవత్సరం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పంచాయతీ కార్యదర్శులందరం కలిసి ప్రభుత్వం పై వ్యతిరేకంగా ధర్నాలు చేయాలని సిద్ధమవుతున్నామని తెలిపారు. ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల్లో సమస్యలు తిష్ఠ వేస్తూ, కార్యరదర్శుల ఇష్టానుసాన పనితీరులో సమస్యలు పరిష్కారం కాక, అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించలేక సతమతమవుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించాలి. వెంటనే గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి పాలకమండ ళ్లు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యత్రాంగం, ఉన్నతాధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక పాలన అస్తవ్యస్తం

**మొదటిపేజీ తరువాయి...** గ్రామపంచాయతీల్లో కనీసం పారిశుద్ధ్య పరిరక్షణ కూడా చేపట్టడం లేదంటే అతిశయోక్తి కాదు. గత సంవత్సరం గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీ కాలం ముగిసిన తర్వాత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు రోజువారీ కార్యకలాపాల్లో అధికారులు బిజీగా ఉన్నారు. తమ దైనందిన విధులు నిర్వహించేందుకే వారికి సమయం దొరకడం లేదు. పైగా పంచాయతీల బాధ్యతలు అదనంగా అప్పగించడంతో పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కంపుకొడుతున్న కాలనీలు : తిరుమలగిరి మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ, మురికి కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. దీంతో దుర్గంధం వ్యాప్తి చెందుతుంది. గ్రామాల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పారిశుద్ధ్య పనులతో పాటు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో? మా బాధలు ఎప్పుడు తీరుతాయో! అని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆహార భద్రతా కార్డుదారులకు మూడు నెలల సన్న బియ్యంను జూన్,30వ తేదిలోగా తీసుకోవచ్చు-జిల్లా ప్రధాన రేషనింగ్ అధికారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోగల ఆహార భధ్రతా కార్డుదారులకు తెలియజేయడమేమగనా జూన్,జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన నిత్యావసర వస్తువులతోపాటు సన్న బియ్యంను జూన్,30వ తేదిలోపల ఏదైనా రేషన్ షాపుల్లో తీసుకోవచ్చని హైదరాబాద్ జిల్లా ప్రదాన రేషనింగ్ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా ఈసారి ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన నిత్యావస్తువులు,సన్న బియ్యంను వినియోగదారులకు అందించేందుకు తగిన నిర్ణయం తీసుకుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో మొత్తం 6,47,282 ఆహార భధ్రతా కార్డులు ఉన్నావని,కేవలం మూడు రోజుల వ్యవధిలోనే,జూన్,3వ తేదినాటికే 18.67శాతం కార్డుదారరులకు అనగా 1,08,867 మంది కార్డు హోల్డర్లకు సన్న బియ్యంతోపాటు నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాలద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సాఫీగా కొనసాగుటలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒకత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం జరిగిందని,దీనివల్ల చౌక ధర దుకాణాల్లో ఏలాంటి సమస్య తలెత్తిన,కార్డుదారులు ఇబ్బంది పడావల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ జిల్లాలోగల ఆహార భద్రతా కార్డుదారులందరు తమకు అందుబాటులోఉన్న రేషన్ దుకాణంవద్ద రేషన్ సరుకులను (నిత్యావసర వస్తువులు,సన్న బియ్యం)ను జూన్ నెల,30వ తేదిలోపు తీసుకోవచ్చన్నారు. సమాయానికి ఏలాంటి అడ్డంకులు లేకుండా, ఏ అడ్డంకులు వచ్చిన ఏలాంటి ఉద్రిక్తతకు గురికాకుండా ,రేషన్ డీలర్స్‌తో పూర్తిగా సహకరించి, ఈ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా రేషనింగ్ అధికారి ఓ ప్రకటనలో కోరారు.

### కేసీఆర్‌కు నోటీసులపై నిరసనగా తెలంగాణ జాగృతి ధర్నా...

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃకాళేశ్వరం పై మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై నిరసనగా తెలంగాణ జాగృతి ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజాక్షేత్రంలో నిర్వహి స్తున్న ధర్నాను ప్రభుత్వం అడ్డుకుం టుందని, జిల్లాల్లోనూ గల్లీగల్లీలోనూ ధర్నా నిర్వహిస్తుమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పదని తెలంగాణ మొత్తానికి 35శాతం నీళ్ళు అందించే ప్రాజెక్టు అని , హైదరాబాద్‌కు మంచి నీళ్ళు ఇచ్చేప్రాజెక్టు అని కవిత పేర్కొన్నారు మల్లీలెవల్ ఇరిగేషన్ స్కీరం కాళేశ్వరమని, కాంగ్రెస్ ప్రభుత్వం కల కూడా కనలేదని, కేసీఆర్ తెలంగాణ రైతులకోసం, తెలంగాణ సస్యశ్యామలం కావడం కోసం కాళేశ్వరం అనే పెద్ద ప్రాజెక్టుకు రూపకల్పన చేసారని అన్నారు.కేసీఆర్ ఏం తప్పు చేసారని కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని కవిత సూటిగా ప్రశ్నించారు. గోదావరి పెన్నా లింక్ తో మన నీళ్ళు ఆంధ్ర తీసుకెళ్ళడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని ఆమె కోరారు.

## సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహెూత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.

## అండర్ పాస్ సర్వే నిర్వహించిన బిజెపి నాయకులు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా బుధవారం ఇంజనీర్ ప్రవీణ్ తో వనిపాకల రోడ్డు వద్ద నిర్మించనున్న అండర్ పాస్ గురించి సర్వే నిర్వహించిన స్థానిక బిజెపి నాయకులు మాస శ్రీనివాస్ ఆయన వెంట జయారపు రామకృష్ణ, కందాటి చంద్రారెడ్డి, అమ్మ రోజు కిట్టు తదితరులు ఉన్నారు.

### వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న ఇంజ మాధవి మహేష్



రాజపేట, మేజర్ న్యూస్:ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఇంజ మాధవి మహేష్ మాదిగ 15వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా. బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను యాదగిరిగుట్టలో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాధవి మహేష్ లను శాలువాతో ఘనంగా సత్కరించి,వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె పెంటయ్య గౌడ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇంజ నరేష్,బూడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మా శవాల మీద గోశాల కట్టండి...

-ఎన్నికె పల్లి గ్రామస్తుల ఆంధోళన -మా భూములు గుంజుకుంటే మా బ్రతుకు ఎలా భూమినే నమ్ముకొని ఉన్నాం

-పెట్రోల్ పోసుకొని ఇక్కడే చస్తాం - కానీ భూములు ఇవాం ఎన్నికె పల్లి గ్రామస్థుల ఆవేదన







మొయినాబాద్ మేజర్ న్యూస్( జూన్ 4) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల ఎన్నికె పల్లి రెవెన్యూ లో సర్వే నెంబర్ 180 లోని 99.14 ఎకరాల భూమి లో గోశాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు,గ్రామస్తులు బుధవారం ఆంధోళన చేపట్టారు. భూముల వద్ద కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బుధవారం రైతు ట్రాక్టర్ తో భూమిని దున్నుతుండగా పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. దీంతో రైతులు గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఏడు దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నామని ఈ భూములు ఎవరికి ఇవ్వబోమని, బలవంతంగా గుంజుకుంటే ఇక్కడే చస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో పేదల భూములను గుంజుకొని పెద్దలకు కట్టబెడుతున్న ప్రభుత్వం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాడిగళ్ళ భాస్కర్ ఆరోపించారు.ఎన్నికపల్లి గ్రామంలో ఆందోళన చేపడుతున్న రైతుల వద్దకు సిపిఎం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. ఆందోళన చేస్తున్న రైతుల పోరాటానికి మద్దతుగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో ఉన్న పెద్దలకు ఈ యొక్క భూములను కట్టబెట్టడానికి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం భూ సేకరణ చేయాల్సివస్తే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలతో చర్చించాల్సిన అవసరం ఉంటుందనీ గుర్తు చేశారు.కానీ అధికారులు చట్ట విరుద్ధంగా భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మనుషుల కంటే గోషాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు. దీనిపై రైతులు చేపట్టే పోరాటానికి సంపూర్ణ మద్దతుగా ఇస్తామని ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశముల ఆంజనేయులు మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని విలువైన భూములపై ప్రభుత్వం కన్ను పడిందని అందుకే పేదల భూములను గుంజుకోవడానికి చూస్తుందని అన్నారు. గోశాలను ఏర్పాటు చేసుకోవాలంటే నల్లమల అటవీ ప్రాంతంలో చాలా భూమి ఉందని అక్కడ ఈ గోషాలను ఏర్పాటు చేసుకోవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికేపల్లి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గోశాల భూముల నిర్వాసితులతో చర్చలు జరిపిన ఆర్డీవో చంద్రకళ తహసిల్దార్ గౌతమ్ కుమార్

మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఎంకేపల్లి రెవిన్యూలో సర్వే నం. 180లో 99.14 ఎకరాలు భూములు కోల్పోతున బూనిర్వాసితులతో తాసిల్దార్ కార్యాలయంలో చేవెళ్ల ఆర్డీఓ చెంద్రకళ మొయినాబాద్ తహసీల్దార్ గౌతంకుమార్ చర్చలు జరిపారు గోశాలకు కేటాయించిన భూములు ఇవ్వడం కుదరదు వేరే ఏమైనా ప్రతిపాదనలు ఉంటే లిఖితపూర్వకంగా పంపాలని వాటిని ప్రభుత్వానికి పంపించి ఏమైనా న్యాయం చేసేలా ఆలోచిస్తారని ఆర్డిఓ చంద్రకళ అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసిపి కిషన్ మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


## ప్రశ్నించే గొంతుకలకు ప్రజల మద్దతు ఉంటుంది : బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి



కందుకూరు, మేజర్న్యూస్ ( జూన్ 04): ప్రజా సమస్యలను ప్రశ్నించే గొంతుకలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఆనేగౌని అశోక్ గౌడ్‌లు అన్నారు. రెండు సంవత్సరాల కిందట గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుచకుండా బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తూ ఫాంహౌజ్ పరిమితమయ్యాడని నిరసిస్తూ కేసీఆర్‌ను ప్రశ్నిస్తే నాటి మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయించారని ఆవేదన చెందారు. బీజేపీ నాయకులను అణిచి వేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారని అన్నారు. బుధవారం మహేశ్వరం కోర్టులో నిజాయితిపరులుగా కోర్టు గుర్తించి కేసు కొట్టి వేయడం జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంతో పాటు, కందుకూరు మండల ప్రజలు తగిన గుణంపాఠం చెపుతారని వెల్లడించారు. అశోక్, అంజిరెడ్డి,సురసాని భూమిరెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డిల నిజాయితికి నిదర్శనంగా తీర్పు రావడం సంతోషాన్ని వ్యక్త పరిచారు.

# ప్రైవేట్, కార్పోరేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

చేవెళ్ల, మేజర్న్యూస్ (జూన్4) ః చేవెళ్ల డివిజన్ వ్యాప్తంగా ఎటువంటి అనుమతి లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్ల, కార్పోరేటు స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నడుపుతున్న యజమాన్యంపై క్రిమినల్‌కేసులు పెట్టాలని పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈవో ఎంఐఎస్‌కి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేష్‌లు మాట్లాడుతూ.... ఎటువంటి అనుమతులు లేనటువంటి ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్న యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్నేషనల్ పేరుతో అనుమతులు లేనప్పటికి,




స్కూల్ యొక్క పేరు రికగ్నైజేషన్ ఒకటి ఉంటే స్కూల్ పేరుకు చివరన ఇంటర్నేషనల్‌స్కూల్ అని తగలేసి తల్లిదండ్రులను, విద్యార్తులను మోసం చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు ఆశోక్ తదితరులు ఉన్నారు.

## లోకో వాకో లైవ్ మ్యూజిక్ ఎమ్మెల్యే సబితకు ఆహ్వానం



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 04):గచ్చిబౌలి వేదికగా ఈనెల ఏడవ తేదీన జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన లోకో వాకో లైవ్ మ్యూజిక్ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి నిర్వాహకులు అధికారిక ఆహ్వానం అందించారు. బుధవారం నాడు క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానిర్వాహకురాలు పావని రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఇతర ప్రముఖులు ఆమెను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగీత అభిమానులకు అద్భుత అనుభూతిని అందించబోయే ఈ లైవ్ ఈవెంట్ కు ప్రముఖ కళాకారులు సంగీత దర్శకులు హాజరవుతారని పావని రెడ్డి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

★బాధితుడు శివారెడ్డికి ఒక లక్ష 500 రూపాయల చెక్కు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 04): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో 9వ డివిజన్లో నివసిస్తున్న సామ శివారెడ్డికి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని భారత రాష్ట్ర సమితి నాయకులు స్థానిక శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకురాగా ఆమె ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,00,500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర్ మాజీ సర్పంచ్ యెల్చులా సుదర్శన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య, 27వ డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కొంద విజయకుమార్ యాదవ్, దండు యాదయ్య, బి. శ్రీరాములు, తెలంగాణ ఉద్యమకారులు రామోజీ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రేడ్ లైసెన్సు లు జారీ




మహేశ్వరం,మేజర్ న్యూస్ (జూన్04): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మూడవ రోజు తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలో కమర్షియల్ బిల్డింగ్స్ షాప్స్ ను గుర్తించి బుధవారం కమిషనర్ వాణి అధ్వర్యంలో నూతన ట్రేడ్ లైసెన్సులు జారీ చేశారు. మున్సిపల్ లోని మంఖాల్‌లో విధీ కుక్కలను గుర్తించి స్టెరిలైజేషన్ చేసి, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. 15వ వార్డులో శిథిలవస్థలో ఉన్న ఇండ్లను కూల్చివేశారు.ఈ కార్యక్రమంలోటిపిఓ వెంకట్ రఘునాథ్,ఏఈ గుణాకర్, మల్లేష్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రశాంత్ , వార్డు అధికారులు, సానిటేషన్ జవాన్స్ పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

★ టీఎస్‌యూటీఎఫ్ మండల అద్యక్షులు డాక్టర్ ఎండీ అజ్మత్ ఖాన్ పిలుపు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 04) : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్‌యూటీఎఫ్ మండల అద్యక్షులు డాక్టర్ ఎండీ అజ్మత్ ఖాన్ బుధవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇటీవల జిల్లాలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం, ఉదయం రాగి జావ, ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు, నోటు పుస్తకాలు ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయుల చేత బోధన ఉంటుందని కావునా గ్రామాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ప్రోత్సహించాలని కోరారు.

# క్యూబాకు అండగా నిలబడతాం...

**- ఆదేశ ప్రజానీకానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తాం...**

**- సిపిఎం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావనిధి వసూళ్లు...**



మోతే, మేజర్‌న్యూస్ : క్యూబా పై అమెరికా ఆంక్షలు విధించడం మూలంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వారి ఆదుకునేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసులు చేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మోతే మండలం సిరికొండ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆనిధిని సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబా పై అమెరికా ఆంక్షలు అన్యాయమైనవి, అమానసీయమైనవి అన్నారు. ఈ ఆంక్షలు క్యూబా ప్రజల జీవితాన్ని తీవ్రంగా దెబ్బతిస్తున్నాయన్నారు. అగ్రరాజ్యం అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు వల్ల క్యూబా దేశం 65 ఏళ్ల నుండి నలిగిపోతుందన్నారు. అమెరికా ఆంక్షలు క్యూబా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీశాయన్నారు. అమెరికా యొక్క ఏకపక్ష ఆంక్షలు అనైతికమైనవి అని అన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని ప్రపంచవ్యాప్తంగా అమెరికా చేస్తున్న దుర్మార్గాలను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయన్నారు. అమెరికాకు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న కమ్యూనిస్టు దేశాన్ని లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. దీని ఫలితంగా క్యూబా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా ఆహారం, ఔషధాలు, ఇందరం వంటి అత్యవసర వస్తువుల కొరత క్యూబా ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందన్నారు. ఈ ఆంక్షలు రద్దు చేయాలని దాదాపు ప్రతి సంవత్సరం ఐక్యరాజ్యసమితి తీర్మానాలు ఆమోదించినప్పటికీ అమెరికా వాటిని లెక్కచేయకుండా క్యూబా పై ఆంక్షలు విధిస్తూ వస్తుందన్నారు. క్యూబా ప్రజల ఆకాంక్షలు, వారి స్వాతంత్ర పోరాటం, మానవ హక్కుల గౌరవం కోసం వారు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియజేస్తూ క్యూబా ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు ప్రజల నాయకుడు పేదల పెన్నిధి గడ్డం ప్రసాద్ కుమార్‌ని "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గడ్డం ప్రసాద్‌కి యదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా ఈ నెల జూన్ 6 వతేదీన జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ఆహ్వానించారు.

## హెూమం నిర్వహిస్తున్న అర్చకులు




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు : బర్రె జహంగీర్


భువనగిరి, మేజర్‌న్యూస్ : 30 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు నిరుపేదలో నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. నిన్న భువనగిరి నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని భువనగిరి పురపాలక సంఘం లోని వివిధ వార్డులకు 1200 ఇందిరమ్మ ఇండ్లను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులు ప్రారంభించడం జరిగింది ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు పట్టణంలోని 8వ వార్డుకు 30 మందికి చెందిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారం మేరకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధృవీకరణ పత్రాలను అందజేస్తూ రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదల్లో పేదలకు ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షల రూపాయలతో మంజూరు పత్రాలు మీకు ఇవ్వడం జరుగుతుంది . మీరు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని మీరు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కార్చకుండా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గత పదెండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో నిజమైన నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నేడు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇళ్లే ఉన్నాయని ఇప్పుడు మల్లి



ఆ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల కళా సాకారమైందని ఇంకా కూడా అవసరమై ఇల్లు కట్టుకునే ఆలోచన ఉన్న పార్టీలకతీతంగా ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా చొరవతో 8వ వార్డు దళిత, ముస్లిం, బలహీన వర్గాల వార్డు అయిన ప్రజలకు అన్ని రకాలుగా సహాయం చేయడం కోసం ఆమె ఇవ్వడం జరిగిందని ప్రత్యేకంగా వారికి వార్డు ప్రజల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మున్సిపల్ ఇంచార్జ్ వినోద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, గోపె శివ,దొంతి నిర్మల, బత్తుల బాబు, కడారి నరేష్ యాదవ్,దొంతి రాంచందర్,ఇట్టబోయిన శ్రవణ్, 30 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా జూన్ 9 నుండి మిర్యాలగూడ బస్ డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు

**డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి**



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదర్శన కోసం జూన్ 9 తేది సాయంత్రం 5 గంటలకు మిర్యాలగూడ డిపో నుండి ప్రత్యేక బసు లు నడుపుతున్నట్లు మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పౌర్ణమికి రద్దీని బట్టి ప్రత్యేక సర్వీసులు నడిపిస్తామని, అరుణాచలం వెళ్ళే భక్తులకు ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం, తమిళనాడు లోని వేలూరు గోల్డెన్ టెంపుల్, కంచి దర్శనం కూడా ఉంటుందని తెలిపారు. వివరాలకు 9298008888, బస్ స్టేషన్‌లలో సంప్రదించాలన్నారు.

## సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన విప్లవ వీరుడు రావి నారాయణరెడ్డి -ఏశాల అశోక్




భువనగిరి, మేజర్‌న్యూస్ : సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన విప్లవ సేనాని రావి నారాయణరెడ్డి 118 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి త్యాగాలను స్మరించుకున్నాం. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ నిజాం సంస్థానంలో రాచరిక వ్యవస్థ పై తిరుగుబాటు చేసి భారత యూనియన్ లో కలిపేటందుకు నైజామును గద్దె దించాలని సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. దున్నేవానికి భూమి కావాలని నినాదం ఇచ్చిన ప్రథమ వ్యక్తి ముందుగా 500 ఎకరాలు సొంత భూమిని పేదలకు పంచిన త్యాగశీలి తెలంగాణలో వినోబాభావే చేపట్టిన భూదానోద్యమానికి మార్గదర్శి నిజాం నిరంకుశ రాచరిక వ్యవస్థ పోవాలని సాయుధ సమరానికి పిలుపునిచ్చిన విప్లవకారుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ముద్దసాని రాములు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**తాసిల్దార్ గూగులోతు దేశ్య నాయక్**




తుర్కపల్లి, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ్య నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం కొండాపురం, శ్రీనివాసపురం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, వివిధ గ్రామాలలో వై వాట్ కబ్జాలు ఉన్నాయి.కానీ అవి ఇంతవరకు పరిష్కారం రావడంలేదని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, గ్రామస్తులు వాపోతున్నారు. వై వాట్ కబ్జాల సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు మహమ్మద్ జహంగీర్,రఘు రామారావు,సీనియర్ అసిస్టెంట్ సాలెం,ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్,కరుణాకర్,స్వరూప,సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్,తేజస్విని,రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం కేశవనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ కోదండ రామాలయం నిర్మాణ భూమి పూజ, మాడుగులపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ భూమి పూజ మహెూత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: వరి పంటలో రైతులు సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా.సి.హెచ్ పద్మావతి తెలిపారు.వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దిర్శించర్ల రైతు వేదిక నందు రైతులకు వరిపంటలో వచ్చే దోమకాండం, కాండం తొలుచు పురుగు, ఆకు ముడుత, ఉల్లికోడు, కంకినల్లి, అగ్గితెగులు, ఎండాకు తెగులు, పొట్టకుళ్లు యజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం వలన చీడపీడల నివారణ ఉధృతిని తగ్గించవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించుటకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. నేరుగా వరి విత్తే సాగు యజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ,డ్రోన్ వినియోగం, వివిధ పంటలలో చీడపీడల యజమాన్య పద్ధతులు వంటి అంశాలపై రైతులకు శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పురాతన పద్ధతులతో పాటు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా దిగుబడి పెరుగుతుందని, తక్కువ ఖర్చుతో అధిక ఫలితాలు సాధించవచ్చన్నారు. సేంద్రీయ వ్యవసాయం, సమర్ధనీటి వనరుల ఉపయోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి అంశాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త నరేష్, మండల వ్యవసాయ అధికారి షేక్ జావేద్, ఏఈవోలు నిర్మల,ఇప్కో ప్రతినిధి శరత్, ఇప్కో మేనేజర్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడానికే రెవిన్యూ సదస్సులు : జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్‌: భూ సమస్యలను పరిష్కరించడానికే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని రేవూరు, హుజూర్‌నగర్‌లోని టౌన్‌హాల్‌లో జరిగిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను దరఖాస్తు రూపంలో సమర్పించాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టం ఏప్రిల్ 14న సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అమలులోకి వచ్చిందని, మొదటి దశలో ఏప్రిల్ 17 నుండి రాష్ట్రంలో 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా, రెండవ దశలో మే 5 నుండి జిల్లాకు ఒక మండలం పైలెట్ ప్రాజెక్టులో గరిడేపల్లి మండలంలోని 11 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.



రేవూరు,మేళ్లచెర్వులో రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బందులు సన్నబియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. అనంతరం మేళ్లచెర్వు మండల కేంద్రంలోని శ్రీనివాస సాయి శివయ్య రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్‌లు రాజేందర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, ఆర్‌ఐలు సుశీల,మోషిన్‌బాబా, జానకిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంకుస్థాపనలేనా పనులు అవుతాయా..!

- మల్లపురంలో త్వరితగతిన మెడికల్ కళాశాలను వెంటనే నిర్మాణం చేయాలి - కమిషన్ల కోసం పనులకు శంకుస్థాపనా
- ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటారా.. పనులను పూర్తి చేస్తారా అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి ప్రభుత్వాన్ని నిలదీశారు. కాల్వపల్లి, కొలనుపాక బ్రిడ్జి పనులు కమిషన్ల కోసం పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పారుపల్లి బ్రిడ్జి ఎందుకు చేయడం లేదన్నారు. స్వచ్ఛంద సంస్థతో యాదగిరిగుట్ట పట్టణంలో డంపింగ్ యార్డు పూర్తైనా ఎందుకు వాడటం లేదన్నారు. దీనిపైనా సోయి లేదా ఏడాదిన్నర అవుతున్న ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. యాదగిరిగుట్ట కొండపైకి వెళ్లేందుకు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కొండకింద నిర్మించిన నిత్యా అన్నధాన భవనం ఎందుకు ప్రారంభించడం లేదన్నారు.విశ్వ సుందరీమణులకు 36 లక్షలు కేటాయించిన ఆలయాధికారులు.. భక్తులకు అన్నధాన భవనాన్ని ఎందుకు ప్రారంభించడం లేదనీ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ భవనానికి శంకుస్థాపన పనులు చేసినప్పటికి ఇప్పటి వరకు పునాధి కూడ తీయలేదన్నారు. శోభయమానంగా ఉండాల్సిన యాదగిరి క్షేత్రంలో వ్యాపారం చేస్తున్నారన్నారు.దీనికి అధికారులు, ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి పక్కా భవనం నిర్మించాలన్నారు. మెడికల్ కళాశాల ఎక్కడ నిర్మాణం చేస్తున్నారు స్పష్టత లేదు. గత ప్రభుత్వమే పనులకు శంకుస్థాపన చేసినారు. ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదనీ తెలిపారు. భూ నిర్వాసితులకు దుకాణాలను వెంటనే అప్పగించాలి. గత ప్రభుత్వం ఇప్పటికే దుకాణ సముధాయం నిర్మాణం చేసిందన్నారు. వంద పడకల ఆస్పత్రి ఊసే లేదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన పనులు ఎందుకు ప్రారంభించలేదనీ తెలిపారు. మెడికల్ కళాశాల తరగతులను భువనగిరిలో ఎందుకు నిర్వహిస్తున్నారన్నారు. త్వరితగతిన మెడికల్ కళాశాలను వెంటనే మల్లాపురంలో నిర్మాణం చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టూర్ ప్రచార ప్రచారప్రాయంగా ఉండొద్దని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్న సమయంలో రేవంత్ రెడ్డి టూరు కాంగ్రెస్ పార్టీకి ప్రచారంగా వాడుకునే ప్రయత్నాలు సాగుతున్నాయే తప్ప ఆయన పర్యటన వల్ల నియోజకవర్గానికి ఒరిగేది ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేరబోయిన సత్యనారాయణ, అరే శ్రీధర్, దండబోయిన వీరేశం, కొన్యాల నరసింహారెడ్డి, షారాజీ రాజేష్ యాదవ్, పబ్బుల రాజు, ఆకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ మ్యూజిక్ అకాడమి సంస్థ లోగో అవిష్కరణ



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు, జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు స తీష్ సతీష్ మ్యూజిక్ అకాడమి అనే సంస్థను నూతనంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. సతీష్ మ్యూజిక్ లోగోను బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరక్టర్ డా. మామిడి హరికృష్ణ ఆవిష్కరించి డప్పు కళాకారుడు సతీష్, వారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మంచిమంచి కార్యక్రమాలు చేస్తూ ఇంకా ఎన్నో గొప్ప అవార్డులు అందుకోవాలని కొనియాడారు. కార్యక్రమంలో కల్పన,స్వరూప, సుజాత, నాగమణి,రాణి, అపర్ణ, సలోమి,మరియమ్మ, . దనమ్మ,వీరబాబు,శోభన్, అనురాధ,ఉపేంద్ర, సునీత,శారద, భువనేశ్వరీ, వీరమ్మ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తకు ప్రమాదభీమా చెక్కు పంపిణీ



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర సైదులు త కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. కాగా సైదులు జనపార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం వలన అతనికి ప్రమాదభీమాగా రూ.5లక్షల చెక్కును ఏపి డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ మంజూరు చేయగా ఆ చెక్కును బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జి శంకర్‌గౌడ్ ఆదేశాల మేరకు సరికొప్పుల నాగేశ్వరరావు సైదులు సతీమణి రమాదేవికి అందచేడయం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో సామోజు నరసింహా చారి, మామిడి కాశీ, గిరి, గోపి, వీరబాబు, అంజి, తోట సైదులు, శివ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌:రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో, రాష్ట్ర ఆర్‌అండ్ బి రహదారుల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చొరవతో మండలంలోని సోమ్లా తండాలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు వెంకటేశ్వర్లునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రహదారి సౌకర్యం లేక గిరిజన తండా మారుమూల గ్రామం కావడంతో చాలా ఇబ్బందులకు గురైయ్యామని, సిసిరోడు మంజూరు కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు లచ్చిరాం,కోటియా పాల్గొన్నారు.




## మోరీలోని చెత్త తీయించిన మాజీ కౌన్సిలర్ పంగ రెక్క

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని 8వార్డులో జంఖన్నగూడెం, సీతానగలో మున్సిపల్ సిబ్బందితో మోరీలోని చెత్త తియించిన మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, సా నిటరీ ఇన్స్‌పెక్టర్ రజిత, జవాన్ నరసింహారావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల పల్లిలో ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు

- రైతుల మేలు కోసమే భూ భారతి.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు.
- కష్టాలను తీర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- గ్రామ అజమ్ పటేల్





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:5): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో ఘనంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ తప్పులు చేసి నందుకే ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, భూ భారతి చట్టం ద్వారా అందరి రైతుల దగ్గర కు తీసుకెళతామని అని ఆయన అన్నారు. అనంతరం స్థానిక గ్రామ రైతు అజమ్ పటేల్ మాట్లాడుతూ మా గ్రామానికి వచ్చిన మండల రెవెన్యూ అధికారులు మహేందర్ గౌడ్, నరేందర్, రామస్వామి, యాదయ్య. వెంకటేష్. ప్రవీణ్ కుమార్. పద్మా. లకు ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన చెప్పారు. మా గ్రామంలో ఈ రోజు అధికారులకు 44. దరఖాస్తులు వచ్చాయి అని ఆయన అన్నారు. గ్రామ రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి. తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. %అ%. ఈ కార్యక్రమంలో మాజీ జ్పెటీసీ రాములు. బంగారు అంజయ్య. మాజీ ఎం పి టి సి పిట్ట రజిత వెంకటయ్య. అబుదుల్ ర జా క్. పిట్ట రత్తయ్య. మాల రాములు. గొల్ల బాలయ్య. రేస్ మల్లయ్య. బంగారు నారాయణ. పిట్ట డానియల్. గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక అనుమతులివ్వాలి

★లబ్ధిదారులు ఇసుక తెచ్చుకునేందుకు అనుమతులిచ్చేలా చూడాలని ఆర్డీఓ అనంతరెడ్డిను కోరిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నందున స్థానికంగా ఉన్న వనరుల ద్వారా ఇసుక తెచ్చుకునేందుకు అనుమతించాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డిని కోరినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులంతా నిరుపేదలే కాబట్టి దూరప్రాంతాల నుండి ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను తెచ్చుకోలేరని, స్థానికంగా ఉన్న వనరుల ద్వారా ఇసుకను తెచ్చుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత గడువులో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుంటారని ఆర్డీఓకు వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక అనుమతులిచ్చేలా తహసీల్దార్‌కు సూచిస్తానని తెలిపినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ధరణి పోర్టల్ మూలంగా గత పదేండ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలన్నింటికి పరిష్కారం చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు. యేండ్ల కాలంగా రైతులు తమ సమస్యల పరిష్కారానికి మండల, డివిజనల్, జిల్లా స్థాయిల్లో దరకాస్తులు చేసుకొని ఇకార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారానికి నోచుకోని సమస్యలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులతో నేరుగా అధికారులే రైతుల వద్దకు చేరుకుని పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు బికెఆర్ తెలిపారు. మాడ్గుల మండలంలో ఈనెల 11వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులంగా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బచ్చకుంటకు హద్దులు గుర్తించి అక్రమణదారుల నుండి కాపాడాలి

తాజా మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 04): చెరువు కుంటకు సరిహద్దులను గుర్తించి అక్రమ దారుల కపాడాలని తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ రెవెన్యూ సదస్సులో తాహసీల్దార్ గోపాల్‌కు వినతిపత్రం అందించారు. బుధవారం మండలంలోని బాచుపల్లిలో బచ్చకుంట సర్వేనంబర్ 8 లో సుమారు 9 ఎకారాలు ఉంటుందని అన్నారు. చుట్టు ఉన్న రైతులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి చెరువుకు సరిహద్దులు గుర్తించాలి. దీనితో 22 సర్వేంబర్‌లో 8 ఎకరాలు ఉందని, ముస్లీం కబ్రాస్తాన్ కూడా అక్రమణకు గురి అవుతుందని వీటి రెవెన్యూ అధికారులు కాపాడాలని శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో తామస్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించని హోటళ్లపై చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 4) : ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ అధ్వర్యంలో పట్టణంలోని పలు హోటళ్ళు వాణిజ్య సముదాయాలను కమిషనర్ శంకర్ మున్సిపాలిటీ సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. శుభ్రత ప్రమాణాలు పాటించని హోటళ్ల కు వాణిజ్య సముదాయాలకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు, ఉండి రెన్యూవల్ చేయని వారికి నోటీసులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.రేనివల్స్ చేసుకొని వారువెంటనే చే సుకోవాలని ఆదేశించినట్లు కమిషనర్ శంకర్ పేర్కొన్నారు. స్వచ్ఛతా నియమాలు పాటించకపోతే ఇకముందు ప్రజారోగ్యం దృష్ట్యా వాటిని సీజ్ కూడా చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదనీ. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని అన్నీ వాణిజ్య సముదాయాల యజమానులు విషయాన్ని గ్రహించాలని కమిషనర్ కోరారు.

# తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం

★మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 04):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ మీర్ పేట్ పరిధిలోని 40, 41వ వార్డులను కాలనీవాసులకు తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి కాలనీవాసులు తడి పొడి చెత్త పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్త హానికరమైన చెత్తను వేరువేరుగా స్వచ్ఛ ఆటోలకు ఇచ్చుటకు ప్లాస్టిక్ సంచుల వాడకం తగ్గించుటపై అవగాహన కల్పించిన కమిషనర్ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జ్ఞానేశ్వర్ తెలిపారు.అదేవిధంగా నివాస గృహాలలో ఉన్నటువంటి వ్యాపార అనుమతులు లేని షాపులను గుర్తించి వాటికి పనులను సవరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మాజీ కార్పొరేటర్లు ఎన్విరాన్మెంట్ సిబ్బంది టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వార్డు అధికారులు పారిశుధ్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,కాలనీవాసులు స్వయం సహాయ బృందాలు పాల్గొన్నారు.

# అల్మాస్ గూడ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు

★ మొత్తం హుండీలో 1,75,921 రూపాయలతో కానుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 04): అల్మాస్గూడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో బోయపల్లి రాఘువేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కొనసాగింది. మొత్తంగా 1,75,921 భక్తులు వారి కానుకల రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామిడి రాజిరెడ్డి ఆర్ సుభాష్ రెడ్డి పగడాల మురళి హైమావతి మల్ రెడ్డి నరసింహారెడ్డి మణికాంత్ రెడ్డి రామిడి దేవేందర్ రెడ్డి అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీని సన్మానించిన డా.వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్4) : చేవెళ్ల పార్లమెంట్‌సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా బుధవారం భారతీయ జనతా పార్టీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం అందించారు. ఏడు కొండల వెంకటేశ్వరుని ఆశీస్సులు ఎంపీ కుటుంబానికి, చేవెళ్ల ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందిన పండ్ల వ్యాపారి సరస్వతి అంజయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారి కుమార్తె నిఖిత (19) చదువు మానేసి ఇంట్లోనే ఉంటుంది. అయితే ఈ నెల 2న ఉదయం 6 గంటలకు సరస్వతి తన కుమార్తెను ఇంట్లోంచి కూరగాయల మార్కెట్ కు వెళ్ళింది. అనంతరం తిరిగి వచ్చేసరికి తన కుమార్తె ఇంట్లో కనిపించలేదు. దీంతో తన కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేక పోయింది. అయితే తన కుమార్తెను జడ్చర్ల, మద్దిరెడ్డిపల్లికి చెందిన లడ్డు అనే వ్యక్తి తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానిస్తూ, సరస్వతి అంజయ్య పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్ళీలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థికతోడ్పాటు

★ఒకేరోజు ముగ్గురు ఆడబిడ్డల వివాహాలకు హాజరై ఒక్కొక్కరికి రూ. 21వేల నగదు, పట్టుచీర, మంగళసూత్రాలు బహుకరించిన ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 04): కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికతోడ్పాటునందించి అండగా నిలిచారు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్. గతంలో ఏ స్వచ్ఛంద సంస్థ, ట్రస్ట్‌లు అందించని విధంగా మండలంలోని ఏ గ్రామం, తాండాలలో ఎవరికి ఆపద వచ్చినా అండగా తానున్నాని భరోసానిస్తూ తోచినవిధంగా ఆదుకుంటున్న జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ సేవలను మండల ప్రజలు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండలంలో బుధవారం ముగ్గురు పేదింటి ఆడబిడ్డల వివాహాలకు మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, నాయకులతో కలిసి హాజరైన ట్రస్ట్ చైర్మన్ ఒక్కొక్కరికి 21వేల రూపాయల నగదుతో పాటు మేనమామ కానుకగా పట్టుచీర, మంగళసూత్రం బహుకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళపల్లి వసంత, నర్సింహ్మ దంపతుల కుమార్తె ప్రజ్ఞ వివాహానికి హాజరైన మాజీ జడ్‌పిటిసి 21వేల నగదుతో పాటు పట్టుచీరను కానుక అందించారు. అనంతరం కేశమోని యాదమ్మ, జంగయ్య దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి హాజరై 21వేల రూపాయల నగదు, పట్టుచీరను కానుకగా అందించారు. అదేవిధంగా మండల పరిధిలోని గుర్లకుంటతాండకు చెందిన ఆంగోత్ నాన్కు, రమేష్ దంపతుల కుమార్తె అఖిల వివాహానికి హాజరై 21వేల రూపాయల నగదుతో పాటు మేనమామ కానుకగా పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ అందజేశారు. అదే విధంగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మండల కేంద్రంలోని కేశమోని కుటుంబానికి, ఆముగోత్ కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఇద్దరి కుటుంబాలకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం నాయకులు హన్మ నాయక్, ఏఎమ్‌సి డైరెక్టర్ నరేష్, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్, రామచంద్రయ్య, మహేష్, నాయకులు అమృతం పాండు, మూడ బాలయ్య ,సురేష్, శ్రీను నాయక్ ,మోహన్, రవి, సిద్దిగారి వెంకటేష్, అంజి, శ్రీకాంత్, మూడ రవి ,రాఘవేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలీపై రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04): ప్రముఖ హాస్య నటుడు అలీని ఇటీవల జరిగిన బహిరంగ సభలో బూతులతో సంబోధిస్తు నటుడు రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలను జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అలీ పేద ముస్లిం కుటుంబం నుండి వచ్చారని, కాబట్టే రాజేంద్రప్రసాద్ ఇలాంటి హీనమైన వ్యాఖ్యలు మాట్లాడారని స్పష్టమవుతుందన్నారు. రాజేంద్రప్రసాద్ అహంకారి తాగిన మత్తులో ఇంగిత జ్ఞానం లేకుండా ప్రవర్తించారని, ఇటువంటి చర్య సినీ పరిశ్రమ గౌరవాన్ని కించపరుస్తుందని అన్నారు. అలీ సినిమా నేపథ్యంలో లేని నిరుపేద కుటుంబం నుండి తన అసాధారణ ప్రతిభ, కఠోర, శ్రమతో తెలుగు సినిరంగంలో ప్రతిష్టాత్మక స్థానం సంపాదించారన్నారు. రాజేంద్రప్రసాద్ చేసిన వాక్యాలు కేవలం అలీకి జరిగిన వ్యక్తిగత అవమానం కాదని, సమాజంలో సామాజిక, ఆర్థిక వివక్షతను పెంచే ఐక్యతను నాశనం చేసే దుశ్చర్య అని అన్నారు. ఆర్థికంగా బలమైన ప్రముఖ హీరోపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే ధైర్యం రాజేంద్రప్రసాద్ కు ఉండేదా అని ప్రశ్నించారు. రాజేంద్రప్రసాద్ అహంకార పూరిత ప్రవర్తన తీవ్రంగా ఖండిస్తున్నామని, రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆలీతోపాటు సమాజం మొత్తం ముందు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్ఫుద్దీన్ హమేద్ డిమాండ్ చేశారు.

## ఆదివాసి కాంగ్రెస్ మండలాధ్యక్షుడికి గిరిజన సంఘాల నాయకుల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): మాడ్గుల మండల ఆదివాసీ కాంగ్రెస్ (ఎస్టీ సెల్) అధ్యక్షులైన పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన జఠావత్ లాలునాయక్‌ను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వివిధ తాండలకు చెందిన గిరిజన సంఘాల నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పల్గుతాండ మాజీ సర్పంచ్ మేరావత్ వసురాంనాయక్, కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, గిరిజన సంఘాల నాయకులు ఇంద్రావత్ రవినాయక్, లక్యానాయక్ తదితరులు లాలునాయక్‌ను శాలువాలతో సత్కరించి ఆదివాసీ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లాలునాయక్‌ను సత్కరించినవారిలో గిరిజన సంఘాల నాయకులు శ్రీనునాయక్, బానావత్ జగన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఘనంగా ఏఐసిసి కార్యదర్శి జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా ఆధ్వర్యంలో ఆలిండియా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, టిపిసిసి డిలి మిటేషన్ కమిటి చైర్మన్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసున విష్ణునేత, యూత్ కాంగ్రెస్ అందుగుల గ్రామకమిటి అధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేయొద్దు

★జల్ పల్లి ముస్లిం సోదరులకు మున్సిపల్ కమిషనర్, బాలాపూర్ సిఐ సూచన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):బక్రీద్ సందర్భంగా ఖుర్బానీ చేసిన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వెయ్యొద్దని జల్ పల్లి ముస్లిం సోదరులకు బాలాపూర్ సిఐ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ సూచించారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ప్లాస్టిక్ కవర్లను జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న ప్రతి ముస్లింల ఇంటికి అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు ఖుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. బక్రీద్ నేపథ్యంలో ఖుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేస్తే, వాటి ద్వారా దుర్వాసన చెంది తీవ్ర అనారోగ్యాలకు గురవుతామని, ముస్లిం సోదరులు జల్ పల్లి మున్సిపల్ పర్యావరణాన్ని కాపాడాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అలా కాకుండా ఖుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఖుర్బానీ చేసిన జంతు వ్యర్థాలను వేసేందుకు ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లను అందిస్తుందని, వాటిని మున్సిపల్ సిబ్బంది ముస్లిం సోదరుల ప్రతి ఇంటికి అందిస్తామన్నారు. వ్యర్థాలను రోడ్లపై వేయొద్దని, మున్సిపల్ తరఫున అందించిన కవర్లలో వేసి తాము సూచించిన ప్రదేశాలలోనే వేయాలని,ముస్లిం సోదరులందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎస్సై, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పాలన అందించడానికి 100 రోజుల ప్రణాళిక : బి జె ఎం సి కమిషనర్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 04)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా బుధవారం బి జె ఎం సి కమిూషనర్ బి. శరత్ చంద్ర కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో జరుగుతున్న అంనౌన్స్ మెంట్ ప్రక్రియను పరిశీలించి. తగు సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ. జి. యాదయ్య , శానిటేషన్ అధికారి. వెంకట్ రెడ్డి , సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభానికి దరఖాస్తుల ఆహ్వానం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 04) : ఆమనగల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో 2025 సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం తరగతులను ప్రారంభించడం జరుగుతుందని పాఠశాల ప్రత్యేక అధికారినీ పద్మజ్యోతి తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థినిలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు బైపీసీ, ఎంపీసీ గ్రూపులకు సంబంధించి ఈనెల 6 నుంచి దరఖాస్తు చేసుకోవాలని ఆమె వివరించారు. అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం లో గేస్ట్ టీచర్ గా బోధించడానికి డెమో ద్వారా తీసుకోవడం జరుగుతుందని ఆసక్తి ఉన్న అభ్యర్థులు పట్టణంలోని కేజీబీవీలో ఈనెల 6 నుంచి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బాటని, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులు బోధించాల్సి ఉంటుందని ప్రత్యేక అధికారి తెలిపారు.

## నాగిల్లలో యువకుడి అధృశ్యం – కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన మహ్మద్ మహమూద్ కుమారుడు ఎం.డి అబ్దుల్ రహమాన్ (21) బుధవారం ఉదయం నుండి ఇంట్లో ఎవరికి చెప్పకుండ బయటికి వెళ్ళి సాయంత్రం తిరిగి రాలేదని మహమూద్ పోలీసులకు ఫిర్యాదుచేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడ్గుల సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు అధృశ్యానికి గురైన యువకుడి ఎత్తు 6 అడుగులు, గుండ్రటి ముఖం, తెలుపు రంగులో ఉంటాడని, ఇంట్లోనుండి బయటికి వెళ్ళే సమయంలో బూడిదరంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు ఆచూకి తెలిసినవారు మాడ్గుల పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712662674కు గాని సర్కిల్ ఇన్స్పెక్టర్ నంబర్ 8712662365కు గాని సమాచారం అందించాలని సి.ఐ వేణుగోపాల్ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలి

## ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనీ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులకు సూచించారు బుధవారం మండలంలోని పులిపల్పుల గ్రామానికి మార్నింగ్ వాక్ లో వచ్చిన ఆయన బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.బీరెల్లిగూడెం గ్రామం ప్రాథమిక పాఠశాల నుండి పులిపలుపుల పాఠశాలకు వచ్చే విద్యార్థులకు రావడానికి ఇబ్బంది అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ఆయన రవాణా చార్జీలు చెల్లించుటకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు.దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు వర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ జిల్లా అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,ప్రధానోపాధ్యాయులు కళావతి, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు యూసుఫ్ పాషా, వెంకటయ్య, రవీందర్, నాగరాజు, స్వామి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం : కమిషనర్ రాజలింగం

భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 3వ రోజు అయినందున శ్రీయుత మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆదేశానుసారం పట్టణంలో1, 15, 16వ వార్డులలో ప్రతి ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్త లను వేరు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా 18 పారిశుద్ధ్య వాహనాలకు ఉన్నటువంటి మైక్ సెట్స్ ద్వారా ఆడియో అనౌన్స్మెంట్ కూడా వినిపించడం జరిగింది. అంతేకాకుండా ప్రజలందరికీ కూడా తడి, పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య వాహనాలకు అందించాలని మరియు తడికి సంబంధించిన వ్యర్ధాల యొక్క వివరాలను, పొడికి సంబంధించిన వ్యర్థముల యొక్క వివరాలను విడమర్చి ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో మురికి కాలువ పూడికతీత పనులను కూడా కొనసాగించడం జరుగుతుంది. ఇటి కార్యక్రమంలో అధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, రిసోర్స్ పర్సన్, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రజలు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి : మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆరో వార్డులో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ హాజరై మాట్లాడుతూ గృహ ,వాణిజ్య, వ్యాపార సంస్థల వారు తమ ఇండ్లలోని తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని అన్నారు. వీధుల్లోని కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పెంపుడు కుక్కల మెడలకు బెల్టులు తప్పనిసరిగా ఉండాలని ,అలాగే టీకాలు వేయించాలని అన్నారు. అనంతరం చిరు వ్యాపారాలు చేసుకునే వారిని గుర్తించి సంఘాలుగా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నారు .రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థలో ఉన్న భవనాల వారికి నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నుజ్జత్ ఫాతిమా, ఏఈడి గౌతమ్ రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, టిఎంసి సరిత తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓకు వినతి పత్రం సమర్పించిన టీయూడబ్ల్యూజే, (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి

నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారి పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని పియూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జర్నలిస్టు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం డీఈవో బిక్షపతికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన డిఈఓ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇప్పించేందుకు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలయ్యేందుకు కృషి చేస్తానని డిఇఓ హామీ ఇచ్చారు. ఏదైనా పాఠశాల యజమాన్యం వినకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలని అధికారులను వెంటనే ఆదేశించారు. డీఈఓ కు వినతి పత్రం సమర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు మాదరి యాదగిరి, జిల్లా నాయకులు పులిమామిడి మహేంద్ర రెడ్డి, టౌన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరెడ్ల



చంద్రశేఖర్ రెడ్డి, జర్నలిస్టులు గంగాధర్ వెంకటేశ్వర్లు, సోమ చంద్రశేఖర్, జిల్లా యాదయ్య, అంజయ్య, అశోక్, తెలుగ మల్ల దశరథ, రాంప్రసాద్, ఊర రమేష్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుల మంజూరి పత్రాల పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారిక క్యాంప్ కార్యాలయంలో గురువారం ఉదయం 10:00 గంటలకు చండూరు మున్సిపాలిటి, చండూరు, మునుగోడు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాలల ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లుల మంజూరి పత్రాల పంపిణీ చేయనున్నారు.ఇట్టి ఏర్పాట్లను బుదవారం నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ జె.శ్రీనివాస్ సభాస్థలినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట గృహనిర్మాణ పిడి ఎస్.రాజ్ కుమార్,చండూరు ఆర్డీవో ఎస్.రమణా రెడ్డి,నల్గొండ డిఎస్పీ కె.శివరామ్ రెడ్డి,చండూరు సీఐ కె.ఆదిరెడ్డి,ఎస్సీ ఇరుగు రవి,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి లు ఉన్నారు.

# కల్లంపల్లి సీతారామమ్మ జ్ఞాపకార్థకంగా మిర్యాలగూడ గ్రంథాలయం నందు అన్నదాత వితరణ




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణము గ్రంథాలయం నందు ఈరోజు కల్లంపల్లి సీతారామమ్మ జ్ఞాపకార్థకంగా వారి వర్ధంతి నాడు మిర్యాలగూడ గ్రంథాలయం నందు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత అన్నదాన ప్రసాద వితరణను ప్రారంభించి వారికి స్వయంగా వడ్డించిన లయన్స్ క్లబ్ సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులునల్లమోతు భాస్కర్ రావు సోదరుడు నల్లమోతు సాంబశివరావు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్.యనగండ్ల లింగయ్య ,ట్రెజరర్ బి.యం నాయుడు ,సీనియర్ లయన్ లీడర్స్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్.జాడి రాజు, ఏచూరీ మురహరి భాగ్యలక్ష్మి దంపతులు,లయన్స్ క్లబ్ తరుణ అధ్యక్షులు క్యామ వెంకటేశం, చేకూరి రమేష్, చేకూరి కళ్యాణి, భాస్కర క్లబ్ అధ్యక్షులు కర్ర రామిరెడ్డి, కొల సైదులు ముదిరాజ్, సామ శ్రీనివాస్, అయితగాని సైదులు ,సింగిరి కొండ ప్రసాద్, మిట్టపల్లి శ్రీనివాస్, గుంటూరు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిచేస్తూ హఠాత్ మరణం



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలో కొత్త శ్రీను వయస్సు-57 సంవత్సరాలు వందరోజుల ఉపాధి హామీ పనిలో భాగంగా బుధవారం రోజున పనికి వెళ్ళగా హఠాత్ మరణం చెందడం జరిగింది. కొత్త శ్రీనుకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉండగా వారికి ప్రభుత్వం తగినంత ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నారు.